SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023

వైసీపీకి పని చేసే వాలంటీర్లకు సమాచారం ఎందుకు ఇవ్వాలి?

* సున్నితమైన సమాచారం బయటకు వెళ్తోంది
* వాలంటీర్లందనీ నేను అనడం లేదు
* కొందరు తప్పు చేసినా అందరికీ మచ్చే
* సమాచారం ఇచ్చే ముందు ప్రజలు ప్రశ్నించాలి
* వాలంటీర్ల సమాచారం అంతా పోలీసుల వద్ద ఉండాలి
* వాలంటీర్ల విషయంలో ఆడ బిడ్డలున్నవారు అప్రమత్తంగా ఉండాలి
* భవిష్యత్తులో నియంత వ్యవస్థ తయారు చేయాలన్నదే జగన్ ప్లాన్
* ఏలూరు నియోజకవర్గ పార్టీ శ్రేణుల సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్

'వాలంటీర్ల విషయంలో ఆడబిడ్డలున్న ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండండి. వాలంటీర్లకు సమాచారం ఇచ్చే ముందు వారిని ఎందుకు తీసుకుంటున్నారో అడగండి. అవసరానికి మించి సమాచారం ఇవ్వకండి' అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. వాలంటీర్లంతా తప్పు చేస్తున్నారు అని నేను చెప్పడం లేదన్నారు. తులసి వనంలో గంజాయి మొక్క ఒక్కటి ఉన్నా ప్రమాదం.. పది మంచి పళ్లున్న గంపలో ఒక కుళ్లిపోయిన పండు ఉంటే మొత్తం గంపను కుళ్లిపోయిన గంపగానే భావిస్తారు. అలాగే కొందరు తప్పు చేసినా వాలంటీరు వ్యవస్థనంతా అంటారని చెప్పారు. ప్రభుత్వ శాఖల సిబ్బంది ఉండగా, జగన్ సమాంతర వ్యవస్థను నెలకొల్పాడనీ, ప్రజా ధనం వినియోగిస్తూ... వైసీపీకి అనుకూలంగా పనిచేయిస్తున్నాడని చెప్పారు. వారాహి విజయయాత్రలో భాగంగా సోమవారం ఏలూరు నియోజకవర్గ పార్టీ నాయకులు జన సైనికులు, వీర మహిళల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "నియంతల ఆలోచన ఉన్న జగన్ మన ఇంట్లోకి వచ్చి మనందరినీ కంట్రోల్ చేయాలని చూస్తున్నాడు. వాలంటీర్లను ప్రజలంతా ఇప్పుడే కంట్రోల్ చేయకపోతే ఈ వ్యవస్థ అత్యంత ప్రమాదరకంగా మారుతుంది.

★ జగన్... నువ్వేం కేసులు పెట్టుకున్నా ఐ డోంట్ కేర్

నేను వాలంటీర్ల మీద అన్న మాటకు కట్టుబడి ఉన్నాను. జగన్ నువ్వు ఏం చేసుకున్నా పర్వాలేదు. కేసులు పెట్టుకున్నా ఐ డోంట్ కేర్. కచ్చితంగా రాబోయే విపత్తును ముందే చెబుతున్నాను. నాకు తెలిసిన కీలకమైన సమాచారాన్ని ప్రజలకు వెల్లడిస్తూనే ఉంటా. వాలంటీర్లు ప్రతి ఇల్లు తిరుగుతూ సమాచారం అడుగుతున్నారు. ప్రతి ఇంటి డేటా తీసుకుంటున్నారు. ఎంత మంది ఉంటున్నారు..? వారేం చేస్తున్నారు..? ఎప్పుడు బయటకు వెళ్తారు..? ఎలా వెళ్తారు..? వారి బంధువులు ఎవరు ఇలా అన్ని కీలకమైన వివరాలు తీసుకుంటున్నారు. మైక్రో లెవల్లో సున్నిత సమాచారం తీసుకొంటున్నారు. ఈ సమాచారం పక్కదోవ పట్టే అవకాశం ఉంది. గ్రామాల్లో అతి సున్నితమైన సమాచారం ఎటు వెళ్తుందో, ఎలా వెళ్తుందో కూడా తెలియడం లేదు. అది ఒక్కోసారి వాలంటీర్లకు తెలియకుండా కూడా బయటకు వెళ్తోంది. వాలంటీర్లు అందరినీ నేను అనడం లేదు. తప్పు పట్టడం లేదు. వాలంటీర్ల వద్ద ఉన్న కొంత సమాచారం బయటకు వెళ్తోంది. ''బాగున్నారా బ్యాచ్'' అని పేరు పెట్టి, శాఖల వ్యవస్థలను నిర్వీర్యం చేసి సమాంతర వ్యవస్థను ఎందుకు వైసీపీ ప్రోత్సహిస్తోంది.

★ ప్రభుత్వ ఉద్యోగులు కానప్పుడు ఎందుకీ సమాచారం

వైసీపీ పార్టీ కోసం పని చేసే వారు అయితే సమాచారం ఎందుకు..? ప్రభుత్వ ఉద్యోగులు కానప్పుడు అసలు ప్రజలు ఎందుకు వారికి సహకరించాలి..? ప్రజల ధనంతో జీతాలు ఇస్తున్నపుడు వారు ఎవరో మాకు తెలియాలి. ప్రజలకు పూర్తి వివరాలు తెలియాలి. వాలంటీర్ల సమాచారం కచ్చితంగా ప్రతి జిల్లా ఎస్పీ దగ్గర ఉండాలి. కచ్చితంగా వాలంటీర్లు ఇబ్బంది పెడితే ప్రజలకు పోలీసులు అండగా నిలబడాలి. ఈ కొత్త నియంత వ్యవస్థల్లోని లోపాలు మొదట కనిపించవు. ఒక దాని తర్వాత ఒకటి బయట పడుతుంది. అప్పటికి మనం ఏం చేయలేని నిస్సహాయ స్థితిలోకి వెళ్లిపోతాం. నేను వాలంటీర్లకు వ్యతిరేకం కాదు. వాళ్ల పని వాళ్లు చేస్తే పర్వాలేదు. అధికార పార్టీ కోసమే వారు పనిచేస్తే మాత్రం ప్రజలు కచ్చితంగా అడగండి.

★ జగన్ కంటే బ్రిటీషు వారు నయం

జనసేన పార్టీ ఇంత బలంగా ప్రశ్నిస్తుంటే ప్రజాస్వామ్య కంటకులకు భయంగా ఉంది. వైసీపీ లాంటి పార్టీకి బైబై చెప్పాలంటే మనలో ఎంత గుండె ధైర్యం ఉందో ప్రజలకు అర్థం అవుతుంది. జగన్ అనే వ్యక్తి బాగా పాలిస్తే, నాకంటే ఆనందించే వ్యక్తి ఉండడు. కానీ అలా జరగడం లేదన్నదే నా బాధ. ఏలూరు డిగ్రీ కళాశాలలో 300 మంది విద్యార్థులు చెట్ల కింద చదువుతున్నారు. వారికి భవనం కట్టాలంటే బటన్లు పనిచేయవు. జగన్ పాలన కంటే బ్రిటీషు వారు కాస్త నయం. నాడు మాకొద్దీ తెల్లదొరతనం అని అప్పట్లో అన్నారంటే... ఇప్పుడు ఉంటే మాకొద్దీ నల్లదొరతనం అనేవారు. మార్పును నేను మెల్లగా తీసుకొచ్చే క్రమంలో కచ్చితంగా అద్భుతమైన కొత్త రాజకీయాన్ని తీసుకొస్తాను. విద్యార్థులకు కనీసం సరైన కళాశాల లేదంటే మనం ఎక్కడున్నాం..? ప్రజాస్వామ్యంలో అడిగేవాడు లేకపోతే ఎలా..? కూపస్థ మండూకంలా ఎప్పుడూ బతకకూడదు. జగన్ కరెక్ట్ కాదా..? పవన్ కరెక్ట్ కాదా..? అనేది ప్రజలు సొంతంగా ఆలోచించండి.

★ దిగజారి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి స్థానానికి జగన్ విలువ ఇవ్వడం లేదు. స్థాయి మరచి దిగజారి నా గురించి మాట్లాడుతుంటే నేను నువ్వు అనే అంటాను. నువ్వు ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చావు. ఆయుధం లేకుండా చేసే యుద్ధమే ప్రజాస్వామ్యం. మధ్య యుగంలోనూ నీతి ఉండేది. ఆడవాళ్ల జోలికి, పిల్లల జోలికి వచ్చేవారు కాదు. ఛత్రపతి శివాజీ సైతం ఎప్పుడూ శత్రువుల ఇళ్లలోని ఆడవాళ్ల జోలికి వెళ్లలేదు. అది మన సంస్కృతి. జగన్ అనే వ్యక్తి ఇంట్లో కూర్చొన్న ఆడవారి మీద మాట్లాడుతుంటే ఇంకేం ఆయనకు గౌరవం ఎందుకు ఇస్తాం..? నాయకుడి ప్రవర్తన సరళి సమాజం మీద పడుతుంది. నాయకుడే తప్పుగా మాట్లాడుతుంటే, కార్యకర్తలు ఏం చేస్తారు..? గతంలో చంద్రబాబు గారి భార్యను అంటే కచ్చితంగా మనకెందుకు అనుకోలేదు. దానిని మనం ఖండించాం. ఎక్కడైనా తప్పు జరుగుతుంటే ఖండించాల్సిందే. బాపట్ల జిల్లా రెడ్డివారిపల్లెలో ఓ ఆడబిడ్డను వేధించారని అడిగిన బాలుడ్ని వైసీపీ వాళ్లు పెట్రోలు పోసి కాల్చి హత్య చేశారు. నాయకుడు గతి తప్పితే... కార్యకర్తలకు మతి తప్పుతుంది అనడానికి అదే నిదర్శనం.

★ మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు

మహిళలు, యువత మనకెందుకు జేజేలు పలుకుతున్నారు అంటే కచ్చితంగా మార్పు కోసం వారు వేచిచూస్తున్నారనే అర్థం. మార్పు కోసం వేచి చూస్తున్న ఎడారి బతుకులకు ఒయాసిస్ కనపడితే ఎంత ఆనందంగా ఉంటుందో వారి కళ్లలో అది కనిపిస్తోంది. నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యల మీద మాట్లాడండి. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలబడండి. దేశం, సమాజం మీద ఎంత ప్రేమ లేకపోతే నేను ఇలా ఉంటాను. నిరంతరం ఒత్తిడి తీసుకుంటున్నానంటే కేవలం సమాజానికి ఏదో చేయాలని కోరిక. శ్రీ పొట్టి శ్రీరాములు, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి గొప్ప వ్యక్తుల త్యాగాలను మనం విచ్చలవిడిగా వాడేస్తున్నాం. దాన్ని ఎక్కడా గౌరవించడం లేదు.

★ యువ శక్తిని నిర్వీర్యం చేస్తున్నారు

వాలంటీరు వ్యవస్థ గురించి మాట్లాడాను అంటే వారి పొట్టకొట్టాలని కాదు.. నాకు ఆ ఉద్దేశం లేదు. కేవలం యువతలోని శక్తికి రూ.5 వేలు పెట్టి జీవితాలు ఛిద్రం చేస్తున్నారు. సాక్షి పత్రిక కోసం మళ్లీ దానికి రూ.200 ఇస్తున్నారు. యువత శక్తిని అక్కడ 33 వేల గ్రామాల్లో యువతను కట్టి పడేస్తున్నారు. వారిని అలా బావిలోని కప్పలా ఉంచితే యువతలోని నైపుణ్యం ఎలా బయటపడుతుంది. రూ.5 వేలకు ఊడిగం చేయాలా..? జాతీయ ఉపాధి హామీ పథకం అన్ని డబ్బులు కూడా రావడం లేదు. నిరుద్యోగం ఎంత పెరిగితే యువత కేవలం ఆ ఉద్యోగాల కోసం పోటి పడుతున్నారో అర్థం అవుతోంది.

★ జనసేన అనేది ఓ కుటుంబం

జనసేన పార్టీ కాదు.. కుటుంబం. మన కుటుంబంలో ఎవరికి కష్టం వచ్చినా ఆదుకుంటాం. కుటుంబం అనుకున్నాం కాబట్టే కార్యకర్తలకు బీమా కల్పించి అండగా ఉన్నాం. ఒక పార్టీ నిర్మాణం అంటే సాధారణ విషయం కాదు. చాలా కష్ట సాధ్యం. మనం ఎంత దేశానికి నిలబడగలం అన్న సమూహాన్ని ఒక దగ్గరకు చేర్చడానికి జనసేన వేదిక అయింది. దశాబ్ధకాలంలో జనసేన పార్టీ ఎందుకు ఇంత బలంగా నిలబడిందంటే ఇదో సిద్ధాంత భావజాలం కలిగిన సమూహం.

కొనసాగింపు 2వ పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



★ జగన్ ఈ రాష్ట్రానికి సరికాదని అప్పుడే చెప్పాను

రాష్ట్రంలో 29 వేల మంది మహిళలు అదృశ్యం అయిపోయారు. దానిలో కేవలం 16 వేల మంది ఆచూకీ లభ్యం అయిందని, మిగిలిన వారు ఏమయ్యారో కూడా తెలియదని పోలీసులే చెబుతున్నారు. ఎన్ సీ ఆర్ బీ లెక్కలు అవే చెబుతున్నాయి. ఇది తీవ్రమైన సమస్య. కేంద్ర నిఘా వర్గాల్లోని పెద్దలు నాతో చెప్పిన మాటలు నివ్వెరపరిచాయి. దీని వెనుక ఉన్న కారణాలను వారితో చర్చించిన అంశాలను ప్రజల ముందు పెట్టాను. రాజకీయాలకు అతీతంగా మహిళల అదృశ్యం విషయం మీద దృష్టి పెట్టాలి. వారిని ఎవరైనా ట్రాప్ చేస్తున్నారా అనేది కచ్చితంగా బయటకు తీసుకొద్దాం. రాష్ట్రంలో ఇంత మంది ఆడబిడ్డలు అదృశ్యం అయిపోతే సీఎం కనీసం మాట్లాడలేదు. సమీక్ష చేయలేదు. కడప జిల్లాలో ఓ దళిత ఆడబిడ్డను రోజులపాటు పది మంది యువకులు అత్యాచారం చేశారు. పోలీసులు కేసు తీసుకోలేదు. వాలంటీర్లు పట్టించుకోలేదు. చాలా రోజుల పాటు పోరాడితే కాని కేసు తీసుకోలేదు. నేను గత ఎన్నికల్లోనే జగన్ ఈ రాష్ట్రానికి సరికాదు అని చెపాను. మీరంతా గత ఎన్నికల్లో వంత పాడారు. రుషికొండను కొల్లగొట్టారు. వనరుల్ని దోచేశారు. సరస్వతి నిలయం అయిన పులివెందులలో జనసేన ప్రభుత్వం రాగానే మళ్లీ తల్లి సరస్వతి విగ్రహం ప్రతిష్ఠించి జగన్ కు మంచి విద్యాబుద్ధి చెబుదాం'' అన్నారు.

★ వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి : శ్రీ నాదెండ్ల మనోహర్

జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి అంటే జనసైనికులు, వీరమహిళలు క్షేత్రస్థాయిలో కష్టించి పనిచేయాలి. గ్రామాల్లో ఓట్ల నమోదు దగ్గర నుంచి పరిశీలన వరకు జాగ్రత్తగా చేపట్టాలి. దొంగ ఓట్లు నమోదైతే దానిని సమర్థవంతంగా తిప్పికొట్టాలి. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకెళ్లాలి. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలు చూసి అనేక మంది యువత ఆకర్షితులవుతున్నారు. వారందరినీ పార్టీలోకి తీసుకొచ్చే విధంగా జనసైనికులు, వీరమహిళలు వారధిలా మారాలి. సంక్షేమం ముసుగులో వైసీపీ దుర్మార్గ పాలన చేస్తోంది. దానిని మనందరం కలసికట్టుగా తిప్పికొట్టాలి. "హలో ఏపీ... బై బై వైసీపీ" అన్న నినాదాన్ని నిజం చేయాలంటే మనందరం క్షేత్రస్థాయిలో పార్టీ కోసం సమయం వెచ్చించి అండగా నిలబడాలి. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని రాజకీయ క్షేత్రం నుంచి తప్పించాలని చాలా మంది ప్రయత్నిస్తున్నారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ నిందలు వేస్తున్నారు. ప్రతి ఒక్క జనసైనికుడు, వీర మహిళ వాళ్ల దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టాలి. అక్రమ కేసులు పెడతారని భయపడకండి. మిమ్మల్ని కాపాడుకోవడం పార్టీ బాధ్యత. రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక న్యాయవాదిని నియమించే ప్రక్రియ జరుగుతోంది. న్యాయపోరాటానికి అయ్యే ఖర్చు కూడా పార్టీయే భరిస్తుంది. శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం రాష్ట్రానికి చాలా అవసరం. ఆ దిశగా మనందరం అంకితభావంతో పని చేద్దాం"అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ కొటికలపూడి గోవిందరావు, పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంఛార్జి శ్రీ రెడ్డి అప్పలనాయుడు, పీఏసీ సభ్యులు శ్రీ కనకరాజు సూరి, మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ శ్రీ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌పై అసభ్యకర పోస్టింగ్‌లపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ సైబర్ క్రైమ్ కమీషనర్ కు జనసేన శ్రేణుల ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై, వారి వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై సోమవారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ కమీషనర్ కు జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు రాజలింగం, తెలంగాణా నాయకులు దామోదర్ రెడ్డి, వీరమహిళా ఛైర్మెన్ కావ్య ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గినా తెలంగాణా రాష్ట్ర నాయకులు, తెలంగాణా రాష్ట్ర వీరమహిళలు, గ్రేటర్ హైద్రాబాద్ నాయకులు, నియోజకవర్గ ఇంచార్జీలు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



ప్రతి సమస్య పరిష్కారానికి జనసేన కృషి

* అవసరమైతే రాజకీయ పోరాటాలకు సిద్ధం
* ఏలూరు "జనవాణి – జనసేన భరోసా" కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

'వేదిక మీదకు పిలవలేదని అంతిమ సంస్కారాలకు ఉచిత సేవలు అందిస్తున్న మా సంస్థపై స్థానిక శాసనసభ్యుడు కక్షగట్టారు..' ఫ్లాష్ సంస్థ ప్రతినిధుల వేదన. 'ఇళ్లు ఉన్న చోట రోడ్లు లేవు.. రోడ్లు ఉన్న చోట ఇళ్లు లేవు..' ఇందిరమ్మ కాలనీ వాసుల వెతలు. 'డిగ్రీ కాలేజీలో పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి..' విద్యార్థుల గోడు. 'కల్లు గీత కార్మికుడైన నా భర్త చెట్టు మీదనుంచి పడి చనిపోతే మూడేళ్లుగా ప్రభుత్వం నుంచి పరిహారం అందలేదు..' ఓ కల్లు గీత కార్మికుని భార్య ఆవేదన.. ఇలా పలు సమస్యలు వెల్లువలా ఏలూరులో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్వహించిన జనవాణి – జనసేన భరోసా కార్యక్రమానికి వచ్చాయి. దివ్యాంగులు.. విశ్రాంత ఉద్యోగులు.. ఆక్వా రైతులు.. వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలపై శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అర్జీలు సమర్పించారు. వివిధ వర్గాలకు చెందిన 24 మంది నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ప్రతి సమస్యను సావధానంగా విన్న జనసేనాని– తన దృష్టికి వచ్చిన సమస్యకు తాను చేయగలిగిన సాయం చేస్తానని హామీ ఇచ్చారు. మరికొన్నింటిని పార్టీ నుంచి సంబంధిత శాఖలకు పంపుతామని, అవసరం అయిన చోట రాజకీయ పోరాటాలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో దళిత సమూహాల మధ్య ఐక్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనసేన ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అత్యంత ఎత్తయిన శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. జనవాణి – జనసేన భరోసా కార్యక్రమానికి వచ్చిన ప్రధాన సమస్యలు..

★ ఏలూరు పట్టణ పరిధిలో ఫ్లాష్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా నిరు పేదల అంతిమ సంస్కారాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నాం. శ్మశానంలో శాంతివనం పేరిట ఓ షెడ్డు ఏర్పాటు చేసుకుని వైకుంఠయాత్ర వాహనం, ఫ్రీజర్లు అక్కడ అందుబాటులో ఉంచాము. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడికి మా సంస్థ తగిన గౌరవం ఇవ్వలేదన్న నెపంతో నిరు పేదలకు ఉపయోగపడుతున్న శాంతివనాన్ని ధ్వంసం చేసి, ఫ్రీజర్లు బయటికి విసిరేశారు. కార్పోరేషన్ పరిధిలో శ్మశానంలో శవదహనానికి రూ. 5 వేల రుసుము పెట్టారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న మా సంస్థ సామాగ్రి పెట్టుకోవడానికి స్థలం కేటాయించే ఏర్పాటు చేయండి.

– ఫ్లాష్ సంస్థ సభ్యులు

★ రాష్ట్రవ్యాప్తంగా 29 వేల మంది రేషన్ డీలర్లు ఉన్నాము. ఆహార భద్రత చట్టం కింద ప్రజాపంపిణీ వ్యవస్థను మేమే ముందుకు నడిపించాలి. వైసీపీ ప్రభుత్వం ఆహార భద్రత చట్టానికి విరుద్ధంగా ఎండీఓలను తీసుకువచ్చింది. ప్రభుత్వ నిర్ణయంతో ప్రజా పంపిణీ వ్యవస్థ పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయ్యింది. పంచదార, కందిపప్పు మీద ప్రజల నుంచి నెలకు రూ. 9 కోట్లు అదనంగా దోచుకుంటున్నారు. ఎండీఓలు ప్రభుత్వానికి దత్తపుత్రులుగా మారగా, రేషన్ డీలర్లు సవతిపుత్రులుగా మారాము. ఆహార భద్రత చట్టం నిబంధనల మేరకు మా హక్కులు కాపాడాలి. ఎండీఓ వ్యవస్థను రద్దు చేసి, మాకు కనీస గౌరవ వేతనం ఇవ్వాలి.

– శ్రీ లీలా మాధవరావు, రేషన్ డీలర్ల సంఘం

★ సీడ్ అందుబాటులో లేక, మేతలు, మందుల ధరలు పెరిగిపోయి ఆక్వా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నాం సర్. మద్దతు ధర విషయంలో కూడా రొయ్య రైతుకి అన్యాయం జరుగుతోంది. 10 ఎకరాలు పైబడి ఉన్న రైతులకు విద్యుత్ రాయితీ ఈ ప్రభుత్వం కట్ చేసింది.

– శ్రీ పండు నాని, శ్రీ తరుణ్, ఆక్వా రైతులు

★ 16 ఏళ్లుగా ఆశా వర్కర్లుగా పని చేస్తున్నాము. 2018 తర్వాత ఫిక్స్ డ్ వేతనమంటూ 6.500 మాత్రమే ఇస్తున్నారు. మాకు సెలవులు ఉండవు, కనీసం మెటర్నిటీ లీవులు కూడా లేవు. ఆరోగ్య శాఖ కింద పని చేసే మమ్మల్ని సచివాలయాలకు అనుసంధానం చేయడంతో సమస్యలు పెరిగాయి. సచివాలయ వ్యవస్థ నుంచి మమ్మల్ని తప్పించేందుకు సాయం చేయండి.

– శ్రీమతి ప్రమీల, శ్రీమతి విజయలక్ష్మి, ఆశా వర్కర్లు

★ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు గారికి తగిన గౌరవం దక్కడం లేదు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అసెంబ్లీలో శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహం ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య సంఘం సభ్యులు శ్రీ సత్యదేవ్ అర్జీ సమర్పించారు. ఆంధ్ర రాష్ట్రం శ్రీ పొట్టి శ్రీరాములు గారికి రుణపడి ఉంటుందని, రాష్ట్రంలోనే ఎత్తయిన విగ్రహం ఏర్పాటు చేస్తామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు.

★ రవాణ శాఖలో పన్నులతోపాటు వాహన రిజిస్ట్రేషన్, లైసెన్సు కార్డులకు ఫీజులు చెల్లిస్తున్నా కార్డులు జారీ కావడం లేదు. గత 16 నెలల నుంచి లక్షల సంఖ్యలో కార్డులు పెండింగ్ లో ఉన్నాయి. ఒక్క ఏలూరు జిల్లా పరిధిలోనే 50 వేల ఆర్సీలు, 30 వేల డ్రైవింగ్ లెసెన్స్ కార్డులు జారీ చేయాల్సి ఉంది. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయండి.

– శ్రీ సుంకర ఈశ్వర్, శ్రీ చందు

★ ఎస్.ఎస్.సి. జి.డి కానిస్టేబుల్ నోటిఫికేషన్ వ్యవహారంలో నక్సల్ ప్రభావిత జిల్లాలు అయిన పార్వతిపురం మన్యం, అల్లూరి జిల్లాలకు ప్రభుత్వ తప్పిదం వల్ల యువత రిజర్వేషన్ కోల్పోతున్నారు. దాన్ని సవరించాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. 17వ తేదీ నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ ఉంది. ఈ లోపు ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సవరించేలా ఒత్తిడి తీసుకురండి.

– శ్రీ అవ్వా సంతోష్, శ్రీ మరిపి రవి

★ నా భర్త కల్లు గీత కార్మికుడు. 2020 ఏప్రిల్ 5వ తేదీన చెట్టు మీద నుంచి పడి చనిపోయారు. మూడు సంవత్సరాలుగా కాళ్లు అరిగేలా తిరిగినా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదు. కుటుంబ పోషణ చాలా ఇబ్బందిగా ఉందని కృష్ణా జిల్లా, చల్లపల్లికి చెందిన శ్రీమతి మురాలి ఈశ్వరి తన బాధను శ్రీ పవన్ కళ్యాణ్ గారికి విన్నవించారు. పార్టీ తరఫున ఆమెకు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం వచ్చేలా ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు.

★ ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు తమకు తరగతి గదులు లేకపోవడం వల్ల చెట్ల కిందా, ఆరు బయటా చదువుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 300 మంది విద్యార్థులు, 5 రకాల డిగ్రీ కోర్సులు ఉన్నా ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, జనవాణి కో ఆర్డినేటర్ శ్రీ డి. వరప్రసాద్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీ కొటికలపూడి గోవిందరావు, ఏలూరు ఇంఛార్జ్ శ్రీ రెడ్డి అప్పలనాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023

చీరాలలో జనసేన నూతన కార్యాలయ ప్రారంభోత్సవం

జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగం కమిటీ నియామకం
పవన్ కళ్యాణ్ దృష్టికి "పవనన్న చేనేత బాట"

శతఘ్ని న్యూస్: చీరాల నియోజవర్గం: దేశాయిపేట పంచాయతీ నూలుమిల్లు సెంటర్ వద్ద జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. అనంతరం కార్యాలయం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. కార్యాలయం ప్రారంభోత్సనికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మరియు జనసేన రాష్ట్ర చేనేత వికాస విభాగ చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ముందుగా చీరాల నియోజవర్గం, పందిళ్ళపల్లి హైవే జంక్షన్ వద్ద నుండి భారీ బైక్ ర్యాలీతో వేటపాలెం మీదుగా దేశాయిపేట కార్యాలయంకు చేరుకొని పార్టీ కార్యాలయంను ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ నాయకులతో గ్రామస్థులతో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగం కమిటీని ప్రకటించి, నియామక పత్రాలు అందించడం జరిగింది.

ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగం కమిటీ సభ్యులు:
అధ్యక్షులు: కర్ణ కిరణ్ తేజ, ఉపాధ్యక్షులు: పింజల సంతోష్ కుమార్, బూడిద వరహాల రావు
ప్రధాన కార్యదర్శులు: డోగుపర్తి లలిత్ కుమార్, గోలి సురేష్, గుత్తి సదాశివరావు
కార్యదర్శులు: తాటిపర్తి మోహన్ కుమార్, చింత జయకుమార్
సంయుక్త కార్యదర్శులు: పృద్వి శ్రీహరి బాబు, బట్టు బాలాజీ, వుట్ల జయశంకర్, పింజల దేవీ వరప్రసాద్, మారేళ్ళ హరికృష్ణ బాబు, తాడికొండ శ్రీహరి, మునగాల శ్రీనివాసరావులను నియమించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో ఇంత కసిగా ఉందా అనిపించే విధిగా దాదాపు 12 కిలోమీటర్లు క్రమశిక్షణతో బైక్ ర్యాలీ చక్కగా నిర్వహించారు. ముందుగా వాళ్ళందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ.. అలాగే దాదాపు 25 సంవత్సరాల నుంచి పవన్ కళ్యాణ్ గారి వెంట ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోజున చీరాల అంటేనే చేనేతకు ప్రసిద్ధి. చీరాల నియోజకవర్గంలో పార్టీ ఇన్చార్జి లేకపోయినా చేనేత యువత బయటకొచ్చి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ దాదాపు సంవత్సరం నుంచి "పవనన్న చేనేత బాట" కార్యక్రమంతో ప్రతి చేనేత గడపకు వెళ్లి వారి సమస్యలు సేకరించి చేనేత సమస్యలు పుస్తకమును రూపొందించి జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కి ఇచ్చి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇలాంటి చక్కటి కార్యక్రమం నిర్వహించిన యువత అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోజున రాష్ట్రంలో చూస్తుంటే వైసీపీ పాలన చాలా దారుణంగా ఉంది. మళ్ళ మేమే అధికారంలోకి రావాలనే ఆలోచన తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ఆలోచనలో లేదు ఈ వైసీపీ ప్రభుత్వం. ఉచితంగా దొరికే ఇసుకను కూడా ఇసుక దోపిడీ చేస్తున్నారు ఈ వైసిపి ప్రభుత్వం వారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమస్యల మీద ప్రశ్నిస్తుంటే, ఈ వైసీపీ ప్రభుత్వం వారు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత విషయాల పైన దూషిస్తున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ఈ వైసీపీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో బటన్ నొక్కి ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని అన్నారు. జనసేన పార్టీ అధికారంలో లేకపోయినా ఇప్పుడు ప్రజలకు మనమేమి చేయగలమని కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి లక్ష రూపాయలు అందిస్తూ, జనసేన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా క్రియాశీలక సభ్యత్వం, ఇన్సూరెన్స్ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ గారు వ్యక్తి కాదు ఆయన ఒక శక్తి. రాబోయే ఎలక్షన్లలో జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు, యువత భవిష్యత్తు మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయకులు, మంగళగిరి నుంచి చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం సాంబశివరావు (జె.ఎస్.ఆర్), ఎంటిఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, ఎంటిఎంసీ కార్యదర్శి షేక్ వజీర్, మంగళగిరి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందం మోహన్ రావు, మంగళగిరి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, చిల్లపల్లి యూత్ సభ్యులు మేకల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



74వ రోజుకు చేరిన పవనన్న ప్రజా బాట కార్యక్రమం

33వ వార్డులో డాక్టర్ కందుల పర్యటన
సాదర స్వాగతం పలికిన ప్రజలు
పుష్పవతి అయిన అమ్మాయికి పట్టుబట్టలు, వెండి పట్టీలు అందజేత

శతఘ్ని న్యూస్: వైజాగ్ సౌత్: విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం 74వ రోజుకు చేరుకుంది. సోమవారం నియోజకవర్గంలోని 33వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల నుంచి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. అనంతరం 33 వ వార్డు, అమ్మవారివీధిలో పుష్పవతి అయిన అమ్మాయి జాహ్నవికి పట్టు బట్టలు, వెండి పట్టీలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ.. పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో ప్రజల పడుతున్న కష్టాలను నేరుగా తెలుసుకోవడం జరిగిందన్నారు. దక్షిణ నియోజకవర్గంలోని ప్రతి వార్డులో పర్యటించి నేరుగా ప్రజలను కలుసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ విధానాలపై ప్రజలలో అసంతృప్తి ఉందని చెప్పారు. ప్రభుత్వ మార్పు ప్రజలు కోరుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి జరుగుతుందని అందరూ భావిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వాలని డాక్టర్ కందుల చెప్పారు. ప్రజల మంచి కోసం ఏం చేయడానికి అయినా సరే తాను సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పవనన్న ప్రజా బాట కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నారాయణ రెడ్డి, మని, రాజేశ్వరి, జాన్సీ, దుర్గ, కుమారి, జనసేన యువనాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కెపిహెచ్బి ఆరోగ్య ఉపకేంద్రానికి కుర్చీలను అందించిన తుమ్మల

శతఘ్ని న్యూస్: కూకట్‌పల్లి: కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం నిర్వాహకరాలు రమాదేవికి కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు తుమ్మల మోహన్ కుమార్ 10 కుర్చీలను ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల మోహన్ కుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్య ఉపకేంద్రానికి సుమారుగా ప్రతిరోజు 30 నుంచి వస్తుంటారని మరియు బుధవారం రోజు చిన్నపిల్లలకు టీకాలు వేయించుకునేందుకు సుమారుగా 100 నుంచి 150 వరకూ వస్తుంటారని, వారికి కూర్చుంటానికి ఈ ఆరోగ్య కేంద్రంలో కుర్చీలు లేక చాలా ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని చూసి చెల్లించి మానవత్వంతో ఈ 10 కుర్చీలను ఇవ్వటం జరిగినది అని అన్నారు.

జనసేనాని కుటుంబం సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

శతఘ్ని న్యూస్: సూర్యాపేట: తెలంగాణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యుల వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు రామగిరి శివసాయి ఆధ్వర్యంలో మరియు సూర్యాపేట నాయకులు స్థానికి సూర్యాపేట పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సూర్యాపేట నాయకులు గుడిసె గౌతమ్, లింగా నాయక్, వెలుగు గణేష్, దుబ్బ క్రాంతి, సూరారపు సాయికుమార్, మనీ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ లో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: బొబ్బిలి: ఓటర్ జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం సోమవారం బొబ్బిలి ఆర్డిఓ ఆఫీస్ లో నిరహించడం జరిగింది. ఈ సమ్మరీ రివిజన్ లో వివిధ పార్టీల వారు పాల్గొని వారి యొక్క సూచనలను, సలహాలను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరపున రాష్ట్ర ఐటీ వింగ్ సభ్యులు మరియు ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ గేదెల సతీష్ మరియు జమ్మూ గణేష్ పాల్గొని సూచనలను సలహాలను తెలపడం జరిగింది.

పెదపూడి విజయ్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు

శతఘ్ని న్యూస్: విజయ్ కుమార్ కు పొన్నలూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విజయ్ కుమార్" అనేది ఆరు అక్షరాలా పేరు మాత్రమే కాదు, మంచితనానికి నిలువెత్తు నిదర్శనం కూడా, బహుశా ఒక వ్యక్తిని పలకరించాలంటే విజయ్ కుమార్ గారిని చూసి నేర్చుకోవచ్చు, చెరగని చిరునవ్వు, తరగని ప్రేమ, అరగని మంచితనం, పెరగని గర్వం, విడవని స్నేహం, కరగని ధైర్యం, వదలని జ్ఞానం, చెప్పలేని అబద్ధం, దాసలేని నిజం, కొలమానం లేని అభిమానం, పలకరింపులో పరిజ్ఞానం, అజ్ఞానుల సైతం విజ్ఞానులను చేసి పరిజ్ఞానం వైపు పరుగులు తీయించగల సత్తా ఉన్న సమర్థుడు విజయ్ కుమార్ గారు, హంగు ఆర్భాటాలు నచ్చవు, సామాన్య మానవుడి స్థితిగతులను ఇష్టపడేటువంటి మహోన్నతమైన వ్యక్తి, ఒక వ్యక్తిగా మొదలై శక్తిగా తయారవుతూ, వ్యవస్థగా మారబోతున్నాడు, హోదా వచ్చినా గర్వం రాదు, బాధ వచ్చిన బయటికి రాదు, పొగడ్తలకు పొంగడు, విమర్శలకు కుంగడు, చేసే పనిలో నీతి నిజాయితీ ఖచ్చితంగా ఉండాలని పరితపించే పరిజ్ఞానుడు, కష్టాన్ని ఇష్టపడతాడు, సుఖాన్ని దూరం పెడతాడు, తప్పులను ఖండిస్తాడు, ఒప్పులను ప్రోత్సహిస్తాడు, మంచికి ముందుంటాడు, చెడుకు వెనుక ఉంటాడు, ప్రేమని పదిమందికి పంచుతాడు, ద్వేషాన్ని తనలో తానే ఉంచుకుంటాడు, పదిమందిలో ఒకడులాగా ఉండడు, పదిమందికి ఒకడులాగే ఉంటాడు, పేరుకు ప్రాధాన్యత ఇవ్వడూ, పనికి ప్రాధాన్యత ఇస్తాడు, ఎంత ఎదిగినా ఒదిగే ఉంటాడు. బహుశా అందుకే పవన్ కళ్యాణ్ గారికి నచ్చి ఉంటాడు, సమాజానికి స్నేహితుడుగా జీవిస్తున్న, గొప్ప మంచి మనసున్న, గొప్ప వ్యక్తిత్వం ఉన్న, గొప్ప జ్ఞానం ఉన్న, మన అందరివాడు "విజయ్ కుమార్" గారు, అని పొన్నలూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ తెలిపారు.

పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియా పోస్టులపై చర్యలు తీసుకోవాలి

శతఘ్ని న్యూస్: వేమూరు నియోజకవర్గం: వేమూరు పోలీస్ స్టేషన్లో జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వర్రా రవీంద్రా రెడ్డి, గుర్రపాటి దేవేందర్ రెడ్డి, యనమల నాగార్జున యాదవ్ అను వైసీపీ పార్టీ కార్యకర్తలపై వేమూరు పోలీస్ స్టేషన్లో జనసేన పార్టీ నాయకులు కంప్లైంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సోమవరపు అనురాధ మాట్లాడుతూ.. మా నాయకుడు పై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని జనసేన పార్టీ తరుపున మేము తీవ్రంగా ఖండిస్తున్నాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల అధ్యక్షుడు చలమయ్య, వేమూరు మండల అధ్యక్షు రాజేష్, చుండూరు మండల అధ్యక్షుడు శ్రీరామ్ మూర్తి, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు దాసు, క్రాపా నాని, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ కుటుంబ సభ్యులపై అసభ్యకర పోస్టులు.. పోలీసులకు జనసేన ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: తుంగతుర్తి: తెలంగాణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారి కుటుంబ సభ్యుల వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు మేకల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు తిరుమలగిరి నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో జనసేన పార్టీ తుంగతుర్తి నాయకులు. మహేష్ మీసాల, దుబ్బాక అశోక్ గౌడ్, శోబన్, శ్యామ్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



జనసేన జన జాగృతి యాత్ర 94వ రోజు

శతఘ్ని న్యూస్: రాజానగరం: జనసేన జనజాగృతి యాత్ర 94వ రోజు కార్యక్రమంలో భాగంగా పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసుల పంపిణీ కార్యక్రమం సోమవారం సీతానగరం మండలం, కూనవరం గ్రామంలో కార్యక్రమంలో భాగంగా 500 గాజు గ్లాసులు పంపిణి చెయ్యటం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 57,200 వేల గాజు గ్లాసులు పలు గ్రామాల్లో ఇవ్వటం జరిగింది. జనసేన జన జాగృతి యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ &ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా సరూప దేవి అధ్యక్షతన దిగ్విజయంగా ముందుకు సాగుతూ రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ జండా ఎగరేసే విధంగా ముందుకు సాగిపోతుంది. గ్రామ గ్రామన ప్రతి ఇంటింకి వెళ్లి జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహం కరపత్రాలు ప్రజలకు అందిస్తూ... జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కారిచర్ల విజయ్ శంకర్, రాజానగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బత్తిన వెంకన్న దొర, కోరుకొండ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు మండపాక శ్రీను, రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ వీరమహిళ కందికట్ల అరుణ కుమారి, చదువు ముక్తేశ్వరరావు, చదువు నాగేశ్వరరావు, తన్నీరు తాతాజీ, అడపా అంజి బాబు, కూనవరం జనసేన పార్టీ నాయకులు గేదల సత్తిబాబు, చిక్కాల నాగశ్రీను, శ్రీను, అయ్యప్ప, ఉమ్మిడి శెట్టి సురేష్, కాళ్ళ రాము, వీరమహిళలు మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చల్లపల్లిలో జనసైనికుల ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ నియోజకవర్గం: చల్లపల్లిలో మోపిదేవి, చల్లపల్లి, ఘంటశాల మండలాల జనసైనికుల ఆత్మీయ సమావేశం సోమవారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి జనసైనికుల యొక్క ఆలోచనలని ఆవేదనని స్వేచ్ఛగా తెలియజేయడం, పార్టీపై అధినేతపై వారికి ఉన్నటువంటి నమ్మకాన్ని బలంగా వినిపించడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యం తప్పితే వ్యక్తులు, గ్రూప్ లు వారి సొంత ఎజెండాలతో మాకు పనిలేదని పార్టీ కోసం మరింత కష్టపడతామని తెలియజేయడం జరిగింది. రాభోయే రోజుల్లో ఈ 3మండలాల్లో పార్టీ గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి అవసరమైన విధంగా అందరం కృషి చేసి, వచ్చే ఎన్నికలలో అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థిని గెలిపించుకుని రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రిగా జనసేన పార్టీ అధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడమే అంతిమ లక్ష్యం అని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ జనసైనికుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసి పార్టీ బలోపేతం గురించి విలువైన సూచనలు, సలహాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి అలాగే సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయడంలో భాగం అయిన ప్రతి ఒక్క జనసైనికులకు, వీరమహిళలకు, నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున అందరికీ ధన్యవాదాలు తెలియచేయడం జరిగినది.

పలు కుటుంబాలను పరామర్శించిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ సోమవారం కాట్రేనికోన మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా కాట్రేనికోన గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురిఅయ్యి చికిత్స పొందుతున్న ఆశపు శ్రీను కుమారుడిని, అలాగే కాట్రేనికోన మండలం కుండలేశ్వరం గ్రామానికి చెందిన మోటుపల్లి లక్ష్మి స్వర్గస్తులయ్యారు వారి కుమారుడు మోటుపల్లి శ్రీను వారి కుటుంబ సభ్యులను, అదే విధంగా కందికుప్ప గ్రామానికి చెందిన నల్లం రామకృష్ణ ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిగావారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నూకల దుర్గబాబు, పిల్లి గోపి, విళ్ల శివ, బీమల సూర్య నాయుడు, గిడ్డి రత్నశ్రీ, సంసాని పాండురంగారావు గోలకోటి వెంకటేశ్వరరావు, గోలకోటి ఫణి మొదలగు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీరమహిళలు పాల్గొన్నారు.

సోషల్ మీడియా అక్కృత్యాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

శతఘ్ని న్యూస్: పాల్వంచ: తెలంగాణ రాష్ట్ర జనసేన ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పోలీస్ స్టేషన్లో, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ మీద మరియు వారి కుటుంబ సభ్యుల మీద సోషల్ మీడియా వేదికగా చేసుకొని కొంతమంది పైశాచికంగా వ్యక్తులు, కొన్ని వెబ్సైట్లు, ప్రైవేట్ న్యూస్ ఛానల్ ద్వారా అనుచితమైన వ్యాఖ్యలు మరియు అసభ్యకరమైన పదజాల వ్యాఖ్యలు చేస్తూ, మాట్లాడుతూ వేధిస్తూ ఇబ్బంది పెడుతున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ వెబ్సైట్లను బ్లాక్ చేయవలసిందిగా సోమవారం పాల్వంచ పోలీస్ స్టేషన్లో పాల్వంచ మండల అధ్యక్షులు ఓలపల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఎస్ఐ కి ఫిర్యాదు చేయడం జరిగింది. మరియు ఆ వెబ్సైట్లను బ్లాక్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తూ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, పాల్వంచ మండల ప్రెసిడెంట్ ఓలపల్లి రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ సంపత్, కార్యదర్శి దేవ గౌడ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ బుడగం సత్యనారాయణ, ఆర్గనైజేషన్ సెక్రటరీ బాలాజీ, సోషల్ మీడియా సెక్రటరీ షేక్ బాషా, మెగాస్టార్ అభిమాని ఖాసీం ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వరప్రసాద్, ప్రసాద్, రాంగోపాల్ వర్మ, పి. వీరేందర్, జనసేన కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

జనసేన గెలుపు బాధ్యత ప్రతి జనసైనికుడు తీసుకోవాలి

శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గం: పెదబయలు మండలం జనసేన పార్టీ యువ నాయకుడు జాగరపు కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ మన జనసేన పార్టీ యొక్క సిద్ధాంతాలను, మేనిఫెస్టోను కరపత్రాలుగా ప్రజలకు చేరవేయాలి, అలాగే రానున్న ఎన్నికల్లో మనమంతా సిద్ధంగా ఉండి, పార్టీ కోసం ఎంతో కష్టపడాలని మన జనసేన పార్టీని గెలిపించుకునే బాధ్యత ప్రతి జనసైనికుడు తీసుకోవాలని జాగారపు కళ్యాణ్ కుమార్ తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ముఖ్య నాయకులు హాజరవటం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



ఘనంగా జనంతో జనసేన రెండవ రోజు

శతఘ్ని న్యూస్: తిరుపతి: 33వ వార్డు మున్సిపల్ ఆఫీస్, అశోక్ నగర్, డాల్ఫిన్ బార్ పరిసర ప్రాంతాలలో సోమవారం కొనసాగిన జనంతో జనసేన, ప్రతి ఇంటిలో పవన్ కళ్యాణ్ కి విపరీతమైన ఆదరణ లభిస్తూ ఈసారి కచ్చితంగా పవన్ కళ్యాణ్ ను గెలిపించుకుంటామని స్థానిక ప్రజలు జనసేన నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం మధుబాబు, బాలాజీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కిరణ్ రాయల్, రాజారెడ్డి మరియు వీరమహిళలు, జనసేన ముఖ్య నేతలు, జనసైనికులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిల్లంగి పాలాల్లో సాగు చేసుకునేలా చేయండి..!

శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం: పార్వతీపురం బైపాస్ రోడ్డు ప్రక్కనే ఉన్న రైల్వే ట్రాక్ అవతల ఉన్న చిల్లంగి పొలాల్లో రైతులు సాగు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కోరారు. సోమవారం ఆ పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, అన్నాబత్తుల దుర్గాప్రసాద్, కొల్లి వెంకటరమణ తదితరులు జిల్లా కలెక్టర్ ను కలిసి బైపాస్ రోడ్ రైల్వే ట్రాక్ ఆవల ఉన్న వరహాల గెడ్డ బాధిత చిల్లంగి పొలాలు రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్వతీపురం పట్టణ నడిబొడ్డున ప్రవహిస్తున్న వరహాల గెడ్డ పార్వతీపురం మున్సిపాలిటీ మురుగునీటినంతటిని తీసుకొని బైపాస్ రోడ్డు దాటి రైల్వే ట్రాక్ ఆవల ఉన్న కొర్ల చెరువులో కలిసి అక్కడ నుండి రాళ్లగెడ్డలో కలుస్తుందన్నారు. అయితే గత రెండేళ్ల క్రితం వరహాలగెడ్డ గట్టు రైల్వే ట్రాక్ దాటాక చిల్లంగి పొలం వద్ద గండి కొట్టిందన్నారు. దీంతో వరహాల గెడ్డలో ప్రవహిస్తున్న పార్వతీపురం చెత్తా, చెదారం, మురుగు, గాజు పెంకులు, గాజు సీసాలు ఆసుపత్రిలో ఉపయోగించిన సూదులు, చిరంజీలు, సారా బాటిల్స్, పాడైన పరుపులు, స్మశాన వాటికలో వాడే మంచాలు, కుండలు, పరుపులు తదితరవి పొలాల్లోకి కొట్టుకు వచ్చి సుమారుగా 50 ఎకరాల మేర చెత్తాచెదారంతో నిండిపోయిందన్నారు. ఈ విషయమే గత రెండేళ్లుగా సంబంధిత ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదన్నారు. తక్షణమే గండిపడిన వరహాల గెడ్డ గట్టును పునరుద్ధరించాలని కోరారు. అలాగే గత రెండేళ్లుగా నష్టపోయిన పంటకు ఎకరాకు 30,000 రూపాయలు చొప్పున రైతులకు ఇవ్వాలని కోరారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. దీనికి స్పందించిన కలెక్టర్ తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు వారు వినతిపత్రం అందజేశారు.

జనసేనతో రాజకీయాల్లో పెనువిప్లవం తీసుకొచ్చిన జనసేనాని

శతఘ్ని న్యూస్: పాడేరు: జి.మాడుగులలో తుమ్మెదలనేరోడి గ్రామాన్ని జనసేన పార్టీ నాయకులు సందర్శించి స్థానిక గ్రామస్తులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో సమావేశమై జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు లక్ష్యాలు తెలియజేస్తూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జనసేనాని నిర్వహించే వారాహి యాత్ర విశేషాలు తెలియజేసారు. జనసేన మండల నాయకులు తల్లే త్రిమూర్తి మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో జనసేన పార్టీ ద్వారా రాజకీయాల్లోకి పెనువిప్లవాన్ని తీసుకొచ్చారు. అవినీతి రహితపాలన కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల్లో విశేష ఆదారణ పొందుతున్నారు. ఇది రాజకీయంగా ప్రత్యర్థులకు గడ్డు కాలమేనని చెప్పాలి. ఏ అధికారం లేని నాయకుడు ప్రసంగానికి అధికార, ప్రతిపక్ష నాయకులు సైతం భయపడుతున్న సందర్భాలు చూస్తున్నాం. మనం గిరిజనులుగా అభివృద్ధి పథంలో చిట్ట చివరన ఉన్న ఆదివాసీ ప్రజలం మనం. టీడీపీ పాలన చూసేసాం ఏం ఒరిగింది గిరిజన ప్రాంతాలకు, వైసీపీ ప్రభుత్వాన్ని చూస్తున్నాం మన హక్కులు, జీవోలు కళ్లెదుటే కోల్పోతున్నా ఏమి చెయ్యలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాం, వాళ్ళ రాక్షస పాలనకు సహకరించే ఆదివాసీ ద్రోహులు మన గిరిజన ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి చూస్తున్నాం, ఒక అరాచక పాలన పంటిబిగువున బరిస్తువున్నాం. ఈ రాక్షస పాలన పోవాలంటే ఒక్క అవకాశం పవన్ కళ్యాణ్ గారికి ఇద్దాం. జనసేన పార్టీ అధికారం చేపట్టడానికి మనం కూడా ఆలోచన చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. 12 అంశాల గిరిజన సమస్యలకు సంబంధించిన కరపత్రం తల్లే త్రిమూర్తి ఆధ్వర్యంలో డా. గంగులయ్య జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ అదేశాలమేరకు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సోమన్న, గంగాధర్, మోహన్, రవి, వెంకటరమణ, రాంబాబు, రాజబాబు, రాజు, వెంకటరమణ, చిన్నబాబు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై అసభ్యకర పోస్టింగ్‌లపై చర్యలు తీసుకోవాలి

శతఘ్ని న్యూస్: అశ్వారావుపేట: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై, ఆయన కుటుంబ సభ్యుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, తాళ్లూరి రామ్, రాధారం రాజలింగం, దుంపటి శ్రీనివాస్, అశ్వరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డేగల రామచంద్రరావు, జనసేన పార్టీ ముఖ్య నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, జనసేన ముఖ్య నాయకుల ఆదేశాల మేరకు ములకలపల్లి మండలంలో పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డికి కంప్లైంట్ పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు రాంబాబు, ములకలపల్లి మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్, ఉపాధ్యక్షులు పొడిచేటి చెన్నారావు, మండల నాయకులు నాయకులు ఎస్ కే జాన్ పాషా, బోడ నాగరాజు నాయక్, బొక్క వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ నాయకులు గోపగాని సాయి ప్రకాష్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

వర్రా రవీంద్ర రెడ్డిపై కేసు నమోదు చేయాలి

శతఘ్ని న్యూస్: భైంసా: వర్రా రవీంద్ర రెడ్డిపై కేసు నమోదు చేయాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భైంసా పట్టణంలోని సి ఐ దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు మాట్లాడుతూ.. వర్రా రవీంద్రరెడ్డి తన ట్విట్టర్ ఖాతా ద్వారా గురువారం రాత్రి 10.30 గంటలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మరియు ఆయన సతీమణి అన్నా లెజ్నెవా గారిని దుర్భాషలాడారు మరియు మాటలతో దూషించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిజాయితీ గల అనుచరులుగా మేము ప్రత్యక్షంగా ప్రభావితం అయ్యాము మరియు బాధపడ్డాము. అతనికి మరియు అతని కుటుంబ సభ్యులకు వ్యతిరేకంగా ఈ వ్యాఖ్యలను మన సమాజంలోని ఏ పౌరుడు అంగీకరించలేడు. కావున మా ఫిర్యాదును స్వీకరించి, వర్రా రవీంద్రరెడ్డి మరియు దానికి సహకరించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయవలసిందిగా జనసేన పార్టీ తరఫున అభ్యర్థిస్తున్నాము. శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత జీవితంపై తప్పుడు, నిరాధారమైన పుకార్లను ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నిర్ణయించింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మరియు ఆయన సతీమణి పై పరువు తీయాలనే ఉద్దేశ్యంతో నిరంతరం పని చేస్తున్న వైస్సార్సీపీ పార్టీకి అనుబంధంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, పరువు నష్టం కలిగించే ఈ చర్యకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని మహేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు అర్జున్, శేకర్ యాదవ్, గంగప్రసద్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023

వైసీపీ సోషల్ మీడియాపై పోలీసులకు జనసేన ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: నాగర్ కర్నూల్ నియోజకవర్గం: ఇటీవల సోషల్ మీడియాను వేదిక చేసుకొని సామాజిక మాధ్యమాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై పవన్ కళ్యాణ్ సతీమణి శ్రీమతి అన్నా లేజినోవాపై అసభ్య పదజాలంతో పోస్టులు పెడుతున్న నాయకులపై సామాజిక మాధ్యమాల అకౌంట్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్, పార్టీ రాష్ట్ర నాయకులు రామ్ తాళ్లూరి, రాధరం రాజలింగం ల పిలుపు మేరకు, సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా డి.ఎస్.పి కి కంప్లైంట్ లెటర్ ను పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంగ లక్ష్మణ్ గౌడ్ అందజేసారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ నాయకులు గోపాస్ కుర్మన్న, కొడిగంటి సాయి కుమార్, విజయ్ భాస్కర్ గౌడ్, సూర్య, రాజు నాయక్, మహేష్ గౌడ్, మహేష్, ఎడ్ల ప్రసాద్, అనుపటి పవన్ కుమార్, సందీప్, పూస శివ, డి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యడమ రాజేష్ ఆధ్వర్యంలో జనంలోకి జనసేన

శతఘ్ని న్యూస్: పటాన్ చెరువు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల ముందుకు తీసుకెళ్ళే విధంగా జనసేన పార్టీ పటాన్ చెరువు ఇంచార్జ్ యడమ రాజేష్ నాయకత్వంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పటాన్ చెరువు నియోజకవర్గంలోని బీరంగూడ కమాన్ నుండి కృష్ణారెడ్డిపేట వరకు పాదయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ రాజేష్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అవినీతి రాజకీయ నాయకులను గద్దె దించే ప్రక్రియలో జనసేన ప్రజలకు అండగా ఉంటుందని భ్రష్టు పట్టిన రాజకీయాలను ప్రక్షాళన చేస్తూ నూతన రాజకీయ వ్యవస్థను స్థాపించి ప్రజలకు సేవ చేయడంలో జనసేన పార్టీ ముందుంటుంది అని తెలపడం జరిగింది. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలతో ప్రజలకు చేరువలో జనసేన ఉంటుందని ప్రజల గుండెల్లో పవన్ కళ్యాణ్ ఉన్నారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు మెగా అభిమానులు భారీగా పాల్గొన్నారు.

చింతపల్లిలో జనసేన పార్టీ మండల స్థాయి సమీక్షా సమావేశం

శతఘ్ని న్యూస్: పాడేరు: చింతపల్లిలో సోమవారం జనసేన పార్టీ మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఎఈ సమావేశంలో పాడేరు నియోజకవర్గ జనసేనపార్టీ లీగల్ సెల్ ఇన్చార్జ్ కిల్లో రాజన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తదితర మండల నాయకులు, జనసైనికులు ఈ సమావేశంలో పాల్గొని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గ స్థాయిలో చేపట్టాల్సిన ప్రజా రాజకీయ చైతన్య కార్యక్రమంలో పలు అంశాలు గ్రామ స్థాయి మౌళిక సదుపాయాల కల్పన సమస్యలు వంటివి చర్చించారు. ఈ సందర్భంగా కిల్లో రాజన్ మాట్లాడుతూ.. గ్రామస్థాయి ఆదివాసీ ప్రజాసమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు గత దశాబ్దాలుగా నిర్లక్ష్యం చేస్తూనే వచ్చాయి. గిరిజన నిరుద్యోగ సమస్య శాతం రోజు రోజుకి పెరుగుతూనే పోతుంది కానీ సరైన ఉపాధి కల్పన లేక సాంప్రదాయ వ్యవసాయ పనులు చెయ్యలేక? యువత అసాంఘిక కార్యాక్రమాలకు ఆకర్షితులై వారి భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. గిరిజన ప్రజల పక్షాన నిలవాల్సిన మన ప్రజాప్రతినిధులు తమ బానిసత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రభుత్వాలు గిరిజన అస్తిత్వంపై దాడులకు పూనుకుంటే ఎదిరించి నిలవాల్సిందిపోయి తానా తందన అంటూ వంతపాడుతూ తమ పదవులు శాస్వతమనే భ్రమలో వున్నారన్నారు. ఈ వైఖరి కచ్చితంగా గిరిజన ద్రోహపు విద్రోహ చర్యలుగానే గిరిజనజాతి భావించాలన్నారు. మన గిరిజన ప్రాంతంలో గిరిజనప్రజలను రాజకీయ చైతన్యం కల్పించడంలో యువత ప్రధాన భూమిక పోషించాలన్నారు. మండల అధ్యక్షులు బుజ్జిబాబు మాట్లాడుతూ రోజుకో గిరిజనహక్కు, పూటకో గిరిజన జీవోను ప్రభుత్వాలు హరిస్తూనే ఉన్నాయి. విద్యావంతులైన యువత సమర్థవంతమైన నాయకత్వం ఎన్నుకోవడంలో చైతన్యవంతులు కావాల్సిన సమయం ఇదేనని అన్నారు. ఇకపై అవినీతి, బంధుప్రీతి రాజకీయాలను చూస్తూ సహిస్తే భవిష్యత్ అంధకారం కావడం కళ్లెదుటే జరిగిపోతుందని, యువత తమ శక్తి వంచన లేకుండా నిజాయితీ రాజకీయాలకు, మార్పుకోసం పాటుపడే జనసేన పార్టీ వైపు ప్రజల ఆలోచన తీరు మరల్చేలా తమ ప్రయత్నం చేయాలని అన్నారు. మండల ప్రధాన నాయకుల్లో ఒకరైన ఉల్లి సీతారామ్ మాట్లాడుతు గిరిజన ప్రజల్లో రోజు రోజుకి జనసేనాని పవన్ కళ్యాణ్ పై ఒక నమ్మకం ఏర్పడుతుందని గిరిజన జాతిపై సహేతుకమైన ఆలోచన ఉన్న నేతగా చెప్పవచ్చని వారాహి యాత్ర పూర్తి అయ్యేలోపు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో విపరీతమైన మార్పులు చోటు చేసుకోనుందని జనసేన పార్టీ ఆశయాలు, లక్ష్యాలు గిరిజన ప్రజల్లో బలంగా తీసుకెళ్లే విదంగా జనసైనికులు, వీరమహిళలు తమ తమ కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, చింతపల్లి మండల స్థాయి సమావేశంలో వైసీపీ ప్రభుత్వ పాలనలో మన పల్లె, మన సమస్యలు అనే నినాదంతో గ్రామస్థాయి సమస్యలు వినతిపత్రం రూపంలో స్వీకరించి ప్రభుత్వ పాలకులకు సూటిగా ప్రశ్నించబోతున్నామని, అందుకు గ్రామస్థాయిలో జనసైనికులు తమ గ్రామంలో ఎదుర్కొనే ప్రధాన సమస్యలు పరిస్కరించేందుకు తమ వంతు ప్రయత్నంగా వినతిపత్రాలను సమర్పించాలని అందరూ 12 తేదీన బుధవారం లోతుగెడ్డ జంక్షన్ జరిగే సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గోల్లోరి ధర్మారావు, తాంబలి చిన్నారావు, వంతల రాజబాబు, పాంగి రమేష్, చెట్టి స్వామి, మాలే సోమరాజు, వర్మ పాల్గొన్నారు.

వారాహిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తాడేపల్లిగూడెం జనసేన

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, ఈనెల 12వ తారీఖున పవన్ కళ్యాణ్ చేపట్టినటువంటి వారాహి రెండవ విడత కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెంలో జరుగు బహిరంగ సభకు మహిళలందరూ కూడా హాజరవ్వాలని అలాగే వారాహి యాత్ర విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా కార్యదర్శి కేశవభట్ల విజయ్ జనసేన నాయకులు పసుపులేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ మహిళలకు బొట్టు పెట్టి సాధారణంగా యాత్రకు ఆహ్వానించడం జరిగింది. అలాగే రాజీవ్ గృహకల్ప ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా మేము అందరం కూడా పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకు సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగింది. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ ని సీఎం చేసే దిశగా బొలిశెట్టి శ్రీనివాస్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకుని తీరతామని మరి వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కేశవభట్ల విజయ్ మీడియా ఇంచార్జ్ ముకేశ్ జనసేన 3 వార్డ్ నాయకులు లావరాజు అలాగే జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు జనసేన కుటుంబులు సభ్యులు పాల్గొనడం జరిగింది.

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐకి రామగుండం జనసేన పిర్యాదు

శతఘ్ని న్యూస్: రామగుండం, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ పిలుపు మేరకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తెలంగాణా రాష్ట్రంలో ప్రతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇస్తున్న క్రమంలో సోమవారం రామగుండం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మూల హరీష్ గౌడ్ సూచనల మేరకు రామగుండం మండల ప్రధాన కార్యదర్శి ఎమ్మర్ల రంజిత్ స్థానిక గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐకి పిర్యాదు చెయ్యడం జరిగింది. వారి వెంట జనసేన మండల నాయకులు మోతె రవికాంత్, బండారి తిరుపతి, చెట్టి రాజశేఖర్, నరేష్, లోకేష్, కుర్మా అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023

పవన్ కళ్యాణ్ పై వైసిపి వ్యక్తిగత దాడిని ఖండిస్తూ జనసేన నిరసన

శతఘ్ని న్యూస్: గుంతకల్: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై వైసిపి చేస్తున్నటువంటి వ్యక్తిగత దాడిని ఖండిస్తూ పామిడి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ధనుంజయ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ, అనంతపురం జిల్లా జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి అరికెరి జీవన్ కుమార్, గుత్తి పట్టణ అధ్యక్షులు పాటిల్ సురేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే మా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడితే ఇక ఉపేక్షించం మీకు అధికారం ఇక ఆరు నెలలు మాత్రమే రానున్న ఎన్నికలలో విజయం మా నాయకుడిదే, ఆడవారిని అసభ్యకరంగా మాట్లాడుతున్నటువంటి ప్రతి ఒక్క వైసీపీ నాయకుడికి కార్యకర్తకి ముఖ్యంగా వైసిపి సలహాదారుడు సజ్జల కుమారుడు నియమించుకున్నటువంటి గాలి వెధవలకి ఒక్కటే చెబుతున్నాం రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఏర్పరచబోయే ప్రభుత్వంలో మీరు చేస్తున్నటువంటి వ్యక్తిగత దాడిపై చట్టపరంగా కఠినమైన శిక్షలు పడుతాయని గుర్తుపెట్టుకుని జాగ్రత్త వహించవలసిందిగా జనసేన పార్టీ తరఫున హెచ్చరిస్తున్నాం. మహిళలకు, ఉద్యోగస్తులకు, యువతకు ఏమి చేయని ఇలాంటి ప్రభుత్వాలు అవసరమా అని మాట్లాడారు, వైసిపి వారు చేతనైతే ప్రజలకు చేసింది చెప్పండి, చేయనిది ప్రజలకు వివరించండి. ప్రతిపక్షాలు ప్రజల పక్షాన వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు అన్నది గమనించి ప్రజా సమస్యలపై వివరణ ఇవ్వండి వ్యక్తిగత జీవితాల గురించి తప్పుగా మాట్లాడి రానున్న రోజుల్లో ఇబ్బందులకు గురి కాకండి జాగ్రత్త వహించాల్సిందిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల జనసేన పార్టీ నాయకులు రాము, అనిల్ కుమార్, శివకుమార్, అబ్దుల్, శరత్ కుమార్, భాస్కర్ గౌడ్, ధన, రత్న రంగరాజు, శబరీష్ మాబు, మొహమ్మద్ హబీబ్ మరియు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన చేపట్టారు.

చెర్లోపల్లిలో వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో జనంలోకి జనసేన

శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం: గుత్తి మండలం, చెర్లోపల్లి గ్రామం అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ, గుత్తి పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్, సీనియర్ నాయకుడు బోయగడ్డ బ్రహ్మయ్య సమక్షంలో పార్టీలోకి పెద్దఎత్తున యువకులు, పెద్దలు చేరారు. జనసేన పార్టీలోకి చేరిన గ్రామస్తులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అద్భుతమైన పోరాట స్ఫూర్తిని చూసి ఆంధ్రప్రదేశ్ బాగుపడాలంటే నిస్వార్థ నాయకుడు పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అవ్వాలనే ఉద్దేశంతో జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా యువకులకు, పెద్దలకు అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తర్వాత ఆ గ్రామంలోని పలు సమస్యలను పరిశీలించి, రాబోయే రోజుల్లోగ్రామ సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ కృషి చేస్తుందని గ్రామస్తులకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటికి తిరిగి జనసేన పార్టీని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఓడిపోయిందే కానీ, ఎక్కడా ఆగిపోలేదని. 25 కేజీల బియ్యం కోసం కాదు 25 సంవత్సరాల బావి భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించారని అన్నారు. నిత్యం పేద ప్రజల తరపున పవన్ కళ్యాణ్ గారు పోరాటం చేస్తూ దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా అన్నం పెట్టే రైతన్న కుటుంబాలకి అండగా ఉండాలని ఉద్దేశంతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు తన సొంత డబ్బును వెచ్చించి 30 కోట్ల రూపాయలు, 3000 వేల కౌలు రైతు కుటుంబాలకు "కౌలు రైతు భరోసా యాత్ర" ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 1లక్ష రూపాయలు అందిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ముఖ్యంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల భద్రతా – భవితవ్యం కోసం 5 లక్షల రూపాయల ప్రమాద బీమా 50వేల రూపాయలు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించి కార్యకర్తల పట్ల తనకున్న గొప్ప మనసును చాటుకున్నాడు. గుంతకల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలపడుతుంది అన్నదానికి పార్టీకి చెర్లోపల్లిలో వచ్చిన ఆదరణ నిదర్శనమని, అందరూ ఏకతాటిపై నడిచి జనసేన పార్టీ బలోపేతానికి కృషిచేసి గుంతకల్ నియోజకవర్గంలో రాబోవు ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిందిగా పవన్ కళ్యాణ్ ను సీఎం చేసే దిశగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్, సీనియర్ నాయకులు బోయ గడ్డ బ్రహ్మయ్య మరియు చెర్లోపల్లి గ్రామంలోని పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజయవంతంగా లంకమ్మ మాన్యంలో జనం కోసం జనసేన

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ: జనసేన పార్టీ అవనిగడ్డ టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు ఆధ్వర్యంలో మరియు టౌన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జనసేన పార్టీ నాయకుల సమక్షంలో సోమవారం జనం కోసం జనసేన కార్యక్రమం భారీ ఎత్తున జన సందోహంతో దిగ్విజయంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి శ్రీ రాయపూడి వేణుగోపాలరావు, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం కార్యదర్శి లంకే యుగంధర్, ఉమ్మడి కృష్ణా జిల్లా లీగల్ సెల్ జనసేన పార్టీ కార్యదర్శి శ్రీ బాసు నాంచారయ్య నాయుడు, మోపిదేవి మండల జనసేన పార్టీ అధ్యక్షులు రత్న గోపాల్, అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, మరో అవనిగడ్డ మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి భోగిరెడ్డి నాగేశ్వరావు, మరియు మోపిదేవి మండల జనసేన పార్టీ నాయకులు, కోడూరు మండల జనసేన పార్టీ నాయకులు, చల్లపల్లి మండల జనసేన పార్టీ నాయకులు, మరియు నియోజకవర్గ స్థాయి జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసేన పార్టీ కుటుంబం భారీగా తరలివచ్చి వందల సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిన జిల్లాస్థాయి నాయకులకు, నియోజకవర్గ స్థాయి నాయకులకు, మండల స్థాయి నాయకులకు, అందరికీ అవనిగడ్డ మండల కమిటీ తరపున రాజనాల వీరబాబు తరపున ధన్యవాదాలు తెలియజేసారు.

వాలంటీర్ వ్యవస్థ గురించి పవన్ కళ్యాణ్ కరెక్ట్ ఇన్ఫర్మేషన్ లేకుండా మాట్లాడే వ్యక్తి కాదు

శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం: వాలంటీర్ వ్యవస్థ గురించి పవన్ కళ్యాణ్ కరెక్ట్ ఇన్ఫర్మేషన్ లేకుండా మాట్లాడే వ్యక్తి కాదని అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మణికంఠ విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మాటలకు నిదర్శనంగా ఉదాహరణకు అనంతపురం జిల్లా, గుంతకల్ నియోజకవర్గం, గుత్తి పట్టణ కోట ప్రాంతంలో స్థల వివాదంలో పాత్రికేయ దంపతులపై ఒక వాలంటీర్ మార్చ్ 20 తారీకు నాడు తీవ్రంగా దాడి చేశాడు. దాడికి పాల్పడిన వాలంటీర్ పై ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ విచారణ జరపని పోలీస్, మున్సిపల్ అధికారులు. కారణమేమంటే అక్కడున్న బలమైన రాజకీయ నాయకులు అడ్డు తగులుతుండడమే. పాత్రికేయ మిత్రులకే భద్రత లేకుండా న్యాయం జరగకుండా ఉంటే ఇంక సామాన్యుల పరిస్థితి ఏంటి అని జనసేన పార్టీ తరపున ప్రశ్నిస్తున్నాం. వాలంటీర్ వ్యవస్థ ప్రారంభమైన దగ్గర నుండి ఇప్పటివరకు ఒంటరి మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు టార్గెట్గా ఎన్నో అత్యాచారాలు, వేధింపు సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా బయటకు వచ్చాయి. వాలంటీర్లు అందరికీ ఆపాదించడం కాదు గాని కొంతమంది అయితే క్రిమినల్ మైండ్ తో ఉన్నారు. అలాంటి వాళ్లు హ్యూమన్ ట్రాకింగ్ చేయడానికి వెనకాడరు. సమాజంలో సేవ మార్గంలో ఉండవలసిన వాలంటీర్ మహిళలపై దాడులకు పాల్పడుతుంటే చర్యలకు అధికారులు మీన మేషాలు లెక్కించడం ఏంటి, తక్షణం పాత్రికేయ కుటుంబానికి న్యాయం చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన పాత్రికేయ కుటుంబానికి అండగా జనసేన పార్టీ పోరాటం చేస్తుందని వాసగిరి మణికంఠ హెచ్చరించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023

విద్యా ప్రోత్సాహానికి జనసేన ప్రాధాన్యత



శతఘ్ని న్యూస్: పిఠాపురం పట్టణం: విద్యలో ప్రోత్సాహం అందించేందుకుగాను జనసేన పార్టీ తొలి ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ కోరుకునే వారిలో జనసేన పార్టీ ముందుంటుందని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శేషుకుమారి పేర్కొన్నారు. పిఠాపురంలో విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా నోట్ పుస్తకాల పంపిణి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 50 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిల్ కిట్ శేషు కుమారి చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా శేషు కుమారి మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయంగా పుస్తకాలు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన స్పాన్సర్స్ పిండి శ్రీనివాస్, పి ఎస్ ఎన్ మూర్తి, పిండి గోవింద్ లను అభినందించారు. విద్య యొక్క ప్రాముఖ్యత, ఔన్నత్యం తెలిసినవారే ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తారని పేర్కొన్నారు. దాతల స్ఫూర్తితో విద్యార్థినీ, విద్యార్థులు విద్యలో రాణించి మంచి ఫలితాలు సాధించాలని, తల్లి తండ్రులకు, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా అభిలాషించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాకినీడి వీర ప్రసాద్, మేళం రామకృష్ణ, తోట సతీష్, పబ్బిరెడ్డి ప్రసాద్, పిఠాపురం జనసేన టౌన్ మహిళ ప్రెసిడెంట్ కోలా దుర్గ, గొల్లప్రోలు టౌన్ జనసేన ప్రెసిడెంట్ శిరీష, గొల్లప్రోలు మండల మహిళా ప్రెసిడెంట్ వినకొండ అమ్మాజీ, జనసైనికులు, నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం ఐటీ కోఆర్డినేటర్స్ మరియు మండలాధ్యక్షుల ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: విజయనగరం, ఐటీ వింగ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి విజయనగరం జిల్లా నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్స్ మరియు మండల అధ్యక్షులు సమావేశమవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రస్తుత స్థానిక పరిస్థితులు, చేస్తున్న కార్యక్రమాలు మరియు చేయబోతున్న కార్యక్రమాలు ఈ సమావేశంలో ప్రస్తావించడం జరిగింది. మరియు డేటా కలెక్షన్, మండల అధ్యక్షలను & జిల్లా కో ఆర్డినేటర్స్ ను సమన్వయ పరచడం ఇలాంటి కార్యక్రమం ఇదివరకు ఎవరో సాహసించలేదని అన్ని విధాలా తమ శక్తి యొక్క మేర సహకరించుకొని పార్టీ పురోగతికి తోడ్పడుతూ మంచి ప్రయత్నమని ఇలాంటి సమావేశాలు మరెన్నో జరగాలని ఇలాంటి మంచి ఆలోచనలకు తెరలేపి అన్ని విభాగాలను ఒక దగ్గర చేర్చి అవగాహన కల్పించి సమావేశం ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర రీజినల్ ఐటి కో-ఆర్డినేటర్ గేదెల సతీష్ కి మరియు సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్క నాయకునికి హృదయపూర్వక ధన్యవాదాలు ఐటీ వింగ్ తరుపున తెలియజేస్తున్నామని తెలిపారు.

వైయస్సార్సీపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

శతఘ్ని న్యూస్: అనంతపురం: పవన్ కళ్యాణ్ గారిపై పని కట్టుకొని విమర్శించే వైయస్సార్సీపి నాయకులకు నేనొక్కటే చెప్తున్నా నోరు అదుపులో పెట్టుకోవాలని రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ కుప్పాల జ్యోతి పేర్కొన్నారు. సోమవారం కుప్పాల జ్యోతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారు ప్రసంగంలో వాలంటరీ వ్యవస్థను తప్పుగా అనలేదు. వాలంటరీ వ్యవస్థ అనేది మీరు నియమించుకునటువంటి వ్యవస్థ కదా ఈరోజు రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ ద్వారా ఓ కుటుంబంలో ఎంతమంది మగవాళ్ళు ఉన్నారు. ఎంతమంది మహిళలు ఉన్నారు. ఎంతమంది పెళ్లి కానీ ఆడవాళ్లు ఉన్నారు. ఎన్ని ఓట్లు ఉన్నాయి, ఎవరు ఏ పార్టీ కి చెందినవారు అన్న సమాచారం కోసం మీరు పనికొట్టుకొని మరి వాలంటరీ వ్యవస్థను నియమించి ఉన్నారని ఆమె తెలియజేశారు. పవన్ కళ్యాణ్ గారు ప్రసంగంలో ఇన్ని తెలిసిన మీ వాలంటరీ వ్యవస్థకి ఆంధ్ర రాష్ట్రంలో కనుమరుగైనటువంటి బాలికల లిస్టు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. అది విని ఇంకిత జ్ఞానం లేని కొంతమంది ఏ వైసీపీ నేతలు పనిగట్టుకుని మరి పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థలను ఎత్తి చూపారు వక్రీకరించి మాట్లాడుతున్నారు. ఇకపోతే పని కట్టుకొని మరి పవన్ కళ్యాణ్ అన్నయ్య గారి భార్యనీ, అమ్మనీ పనిగట్టుకుని సోషల్ మీడియాని అడ్డుగా తీసుకొని కొంతమంది తప్పుడు పదజాలంతో దుషిస్తుంటే అన్నయ్యనీ విమర్శించే వెధవలకి నేను ఒకటే చెబుతున్నా.. మీకు మనస్సాక్షి ఉంటే మీ నాయకుడు ఇంతవరకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఏమి చేశాడో ఒకసారి ప్రశ్నించి చూడండి. అంతేగాని తన కష్టార్జితాన్ని ప్రజల కోసం ఖర్చు పెట్టే మా నాయకుడు పవన్ కళ్యాణ్ గారు గొప్ప మనసును విమర్సించే అధికారం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏ నాయకుడికి లేదని మీరు తెలుసుకోవాలని ఆమె తెలియజేశారు. ప్రజల్లో జనసేన పార్టీకి నమ్మకం వచ్చింది. 2024లో ఖచ్చితంగా జగన్ మోహన్ రెడ్డి గారి సొంత జిల్లా అయిన కడప జిల్లా నుండి పవన్ కళ్యాణ్ గారు శ్రీకారం చుడతారని ఆమె తెలియజేశారు. ఇకపోతే వారాహి యాత్ర మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసుకుని రెండో దశ జరుగుతుండగా ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక నీచపు వ్యాఖ్యలకు దిగజారుతున్నారని ప్రశ్నించారు. మీరు ఏదైనా చేయాలంటే పవన్ కళ్యాణ్ గారి లా దీటుగా నీతి నిబద్ధతతో రాజకీయం చేయాలి గాని మా నాయకుడు యొక్క వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడుతూ ఏదో విధంగా ప్రజల్లో ఆయనను కించపరచాలని మీ ప్రయత్నం ఎప్పటికీ సరి కాదని అన్నారు. ఈ రోజు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తెలుసు మీ పాలనలో విసుగెత్తి పదేళ్లు వెనక్కి పోయినటువంటి ఆంధ్ర రాష్ట్రం ఉందని, ఆంధ్ర రాష్ట్రం బాగుపడాలంటే కచ్చితంగా 2024లో పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కొరుకుంటున్నారని ఆమె తెలియజేశారు.

బోలె నరసింహారావు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: అశ్వరావుపేట, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంకు సంబంధించి, ఆయన కుటుంబ సభ్యుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరీ శంకర్ గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, తాళ్లూరి రామ్, రాధారం రాజలింగం, దుంపటి శ్రీనివాస్ ఇతర నాయకుల ఆదేశాల మేరకు సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డేగల రామచంద్రరావు ఆదేశాల మేరకు జనసేన పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షులు పసుపులేటి కిషోర్ నాయుడు మరియు ఉపాధ్యక్షులు బోలె నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైకి పిర్యాదు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల ప్రెసిడెంట్ పసుపులేటి కిషోర్ నాయుడు ఉపాధ్యక్షులు బోలే నరసింహారావు మరియు ప్రధాన కార్యదర్శి ధర్మసోత్ శివాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డేగల రామచంద్రరావు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

శతఘ్నిన్యూస్:అశ్వరావుపేట, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంకు సంబంధించి, ఆయన కుటుంబ సభ్యుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరీ శంకర్ గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, తాళ్లూరి రామ్, రాధారం రాజలింగం, దుంపటి శ్రీనివాస్ ఇతర నాయకుల ఆదేశాల మేరకు సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డేగల రామచంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల ప్రెసిడెంట్ ఇస్లాం వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లం రామకృష్ణ, కురిసెట్టి నాగబాబు నాయుడు, మంగ దొడ్డి ఆనంద్ కుమార్, బద్దిరెడ్డి రాజేష్ సాయి తేజ దుర్గా ప్రసాద్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



బొర్రా ఆధ్వర్యంలో గర్జించిన జనసేన వీరమహిళలు

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం: రాష్ట్రంలో సోషల్ మీడియాలోనూ, సమాజంలోనూ మహిళలపై జరుగుతున్న దాడుల్ని ఖండించి, భాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ సోమవారం సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గంలోని జనసేన పార్టీకి చెందిన వీరమహిళలు భారీగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అనేక నినాదాలతో పట్టణమంతా హోరెత్తించారు. ర్యాలీ తర్వాత వారంతా స్థానిక డి.ఎస్.పి కార్యాలయానికి వెళ్ళి పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వర్రా రవీంద్రా రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు మాకు సంస్కారం నేర్పబట్టి మీరు రోడ్డమీద తిరుగుతున్నారని లేదంటే మీరు ఇళ్ళల్లో నుండి బయటికి కూడా రాలేరని వైసీపీ గూండాలను హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ గారు విధానపరంగా మాట్లాడుతుంటే, ప్రజల తరఫున సమస్యల్ని ప్రస్తావిస్తుంటే చేతగాని చవటల్లాగా వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుమాలిన విషయం అన్నారు. భవిష్యత్తులో ఇదే విధానం కొనసాగిస్తే తగిన రీతిలో గట్టిగా బుద్ధి చెప్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మీ, పట్టణ వీరమహిళలు మాలెంపాటి సౌజన్య, నామాల పుష్పలత తదితర వీరమహిళలు భారీగా పాల్గొన్నారు. వీరికి తోడుగా సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు కేశవ, బత్తుల వీరాంజనేయులు, దార్ల శ్రీనివాస్, అంపిరాయని రాజశేఖర్, రామిశెట్టి శ్రీనివాస్, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పై వైసీపీ వ్యక్తిగత దాడిని ఖండిస్తూ.. పోలీసులకు జనసేన ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: మేడ్చల్ నియోజకవర్గం: జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ సూచనల మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులపై, వారి వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై సోమవారం మేడ్చల్ నియోజకవర్గం, బోడుప్పల్ జనసేన పార్టీ అధ్యక్షులు వంగరి సాయికుమార్ ఆధ్వర్యంలో మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొనడం జరిగింది.

పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియాలో వైసీపీ వ్యాఖ్యలపై జనసేన ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మీద మరియు వారి కుటుంబ సభ్యుల మీద ఈ మధ్యకాలంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన కొంతమంది కార్యకర్తలు సోషల్ మీడియాలో చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పోలీస్ స్టేషన్ వెళ్లి కేసులు పెట్టాలని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు నిర్ణయించగా.. సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి పట్టణ సిఐ అయిన శోభన్ బాబు కు కంప్లైంట్ ను చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి తిరుమల శెట్టి మల్లేశ్వరి, సోమిశెట్టి సుబ్రహ్మణ్యం, రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, అంచులు అనేష్, శులం రాజ్యలక్ష్మి సిరిగిరి మణికంఠ, కేదారి రమేష్, బత్తిన సుబ్బారావు, రామాంజనేయులు, అంకాల డేవిడ్, తిరుమల శెట్టి సాంబశివరావు, ఎలిశెట్టి రాంగోపాల్, కుడితిరి సిసింద్రీ, పాపిశెట్టి రవికుమార్, పోతంశెట్టి వెంకటేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

శతఘ్ని న్యూస్: రామగుండం, జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ సూచనల మేరకు జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పైన మరియు వారి కుటుంబ సభ్యులపై వ్యక్తిగత జీవితం గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వసిపి పార్టీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం సాయంత్రం రామగుండం నియోజకవర్గం రామగుండం పోలీస్ స్టేషన్ లో జనసేన పార్టీ రామగుండం నియోజకవర్గ నాయకులు చెట్టి రాజశేఖర్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం జనసేన నాయకులు పుష్పక అభిలాష్, ఇరికిల్ల కీర్తి చందు, మాడుగుల పవన్ కళ్యాణ్ పాల్గొనడం జరిగింది.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు జనసేన మద్దతు

శతఘ్ని న్యూస్: ములకలపల్లి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు ములకలపల్లి మండలంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్నటువంటి సమ్మెకు జనసేన పార్టీ ములకలపల్లి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో వారికి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ మాట్లాడుతూ వారు గత 22 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న కష్టాన్ని గుర్తించి వారికి గౌరవ వేతనం కల్పించి వారి న్యాయపరమైన డిమాండ్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. జిల్లా నాయకులు గరికే రాంబాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వీరు చేపట్టినటువంటి ఈ సమ్మెకు జిల్లా నాయకత్వం తరఫున మీకు పూర్తి సంఘీభావం తెలియజేస్తున్నాం. భవిష్యత్తులో మీరు చేసే ప్రతి పోరాటంలో జనసేన పార్టీ జిల్లా నాయకత్వం మరియు తెలంగాణ రాష్ట్ర నాయకత్వం మీకు అండదండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు పొడిచేటి చెన్నారావు, మండల్ నాయకులు నాగరాజు నాయక్, ఎస్ కే జాన్ పాషా, బొక్క వెంకటేశ్వర్లు కుంజ పాపారావు, గ్రామ కమిటీ నాయకులు సాయి ప్రకాష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ మాయ రమేష్ పిలుపు మేరకు మహాదేవపూర్ మండలంలో జనసేన పార్టీ నాయకులు కాల్వ రాజశేఖర్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో మహాదేవపూర్ మండల జనసైనికులు సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. జనసేన పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో ఉన్న పోలీస్ స్టేషన్లో జనసైనికులు అందరూ ఫిర్యాదు చేయాలని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం లీగల్ సెల్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలకు అనుగుణంగా శనివారం పవన్ కళ్యాణ్ కుటుంబంలోని స్త్రీలపై అసభ్య పదజాలంతో సోషల్ మీడియా వేదికగా అసభ్యంగా మాట్లాడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేష, జ్వాల, రాజేష్, నారా రవికాంత్, కలుగురి విజయ్, కారింగుల మధుకర్ పాల్గొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



మహగం గ్రామ వి.డి.సిని రద్దు చేయాలని రోడ్డుపై రాస్తా రోకో

శతఘ్ని న్యూస్: ఖైంసా మండల పరిధిలోని మహగం గ్రామ విడిసి అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అదే గ్రామానికి చెందిన ఆటోలను నడపకూడదని వాళ్ళను భహిష్కరించడం జరిగింది. రెండు రోజులుగా సామరస్యంగా వ్యవహరించిన ఎవరు పట్టించుకోక పోయే సరికి తప్పని పరిస్థితుల్లో రాస్తా రోకో చేయాల్సి వచ్చింది. దాదాపు అరగంట పాటు రోడ్డుపై ఎక్కడిక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు, నాయకుల పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. దీన్ని నిలువరించడానికి ఖైంసా రూరల్ ఇన్స్పెక్టర్ చొరవ తీసుకుని సమస్య పరిష్కారం చేస్తామని మాట ఇవ్వడంతో రాస్తా రోకో విరమించడం జరిగింది. వి.డి.సి అరాచకాలకు అడ్డు కట్ట వేసి పోలీసులు చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సీపీఎం ఖైంసా ఏరియా కమిటీ కన్వీనర్ గైని మురళి మోహన్, జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు, ఆటో యూనియన్ అధ్యక్షులు సిరాజ్, డ్రైవర్లు మజర్, సాయినాథ్, శంకర్, భీమ్ రావ్, గౌతం, విక్రం, ఆకాష్, గంగాధర్, విశ్వంబర్, రమేష్, పాపన్న, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పై అసభ్య ప్రచారంపై చర్యలు తీసుకోవాలి

శతఘ్ని న్యూస్: హుస్నాబాద్: తెలంగాణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యుల వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ మరియు మండల అధ్యక్షులు మల్లెల సంతోష్, ఉపాధ్యక్షులు కొలుగూరి అనిల్, ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి వినోద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వొద్దమల్ల విజయ్, తోడేటి సంపత్, సోషల్ మీడియా సెక్రటరీ రెడ్డి గోపినాథ్, మోరె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దారుణాలకు పాల్పడుతున్న వాలెంటీర్ల గురించి మాత్రమే జనసేనాని ప్రస్తావించారు

శతఘ్ని న్యూస్: కదిరి: ఓ తెగ రోషం వచ్చేస్తోంది ఈ జగన్ రెడ్డి సైన్యానికి, మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన వారాహి యాత్ర విజయవంతం కావడం, ప్రజల్లో జనసేన పార్టీ పట్ల పవన్ కళ్యాణ్ గారి పట్ల ఆదరణ లభిస్తుండడం చూసి ఓర్వలేని నిరంకుశ పాలకులు మా అధినేతను విమర్శించడం కోసం ప్రెస్ మీట్ లో తెగ బాధపడి పోతున్నారుని సత్య సాయి జిల్లా జనసేన కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆధారాలు లేనిదే విమర్శ చెయ్యరని మొన్న కాకినాడ వారాహి యాత్ర భహిరంగ సభలోనే తేట తెల్లం అయిపోయింది. మా శ్రీ పవన్ కళ్యాణ్ గారు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు లేక తెలియక వాలెంటిర్ వ్యవస్థను అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. మా అధినేత ఎవరైతే ఈ వాలెంటిర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని దోపిడీకి, అత్యాచారాలకు పాలపడుతున్నారో వారి గురించి మాత్రమే ప్రస్తావించారు తప్ప మొత్తం వాలెంటిర్ల గురించి మాత్రం మాట్లాడలేదు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచన చెయ్యకుండా కేవలం అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారిని మాత్రమే విమర్శించడం కోసం మీడియా ముందుకు వస్తున్నారు. మీకు పవన్ కళ్యాణ్ గారి ఫోబియా పట్టుకుంది రాబోయే ఎన్నికల్లో మీకు అధికారం దూరం అవ్వడం ఖాయం. రాష్ట్రంలో మీ పరిపాలనలో చేసిన అభివృద్ధి శూన్యం. గమనిక: దారుణాలకు పాల్పడుతున్న వాలెంటీర్ల గురించి మాత్రమే మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. ఆకోవలో మీరు లేరు అనుకుంటే స్వార్థ పూరిత రాజకీయ నాయకుల చేతుల్లో పావులు అవ్వకండి. మీ పట్ల అంత చిత్తశుద్ధే జగన్ రెడ్డికి ఉండి ఉంటే మీకు ఇచ్చే వేతనం పెంచేవారు అలా చెయ్యలేదు అంటే మిమ్మల్ని వారి పనుల కోసమే వాడు కుంటున్నారని గ్రహించండి అని లక్ష్మణ కుటాల తెలిపారు.



చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్

శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి వ్యవస్థాపకులు నామన నాగభూషణం సొంత ఖర్చులతో ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతంతో జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా సోమవారం గొంది గ్రామం మరియు సఖినేటి పల్లి స్టీమర్ రేవు ప్రాంత ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న వారికి జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఉచిత త్రాగు నీరు సరఫరా చేయడం జరిగింది.

వైసీపీ సోషల్ మీడియా, ఛానల్స్‌పై పోలీసులకు జనసేన ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: ధర్మపురి: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం మీద తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు మరియు కొన్ని యూట్యూబ్ చానల్స్ మీద తెలంగాణా ఇంచార్జి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్లో సోమవారం కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ
బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
GET IT ON Google Play Download on the App Store

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 11 జులై 2023



DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)



JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam